

# వడ్లగింజ

— గుమ్మా ప్రసాదరావు

**అనంతనారాయణ** సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వస్తూ ఉంటే జన సమూహంతో రోడ్లు కోలాహలంగా ఉన్నాయి. ఎవరి ధోరణి వారిది, ఎవరి దారి వారిది. ఒకరితో వేరొకరికి సంబంధం లేదు. ఆఫీసులోనూ ఇదే సంత. గుమాస్తాలు, చివరికి బంట్రోతులు సహితం ఆఫీసు పని మాని బీడీ, సిగరెట్లు కాలుస్తూనో, సొల్లు కబుర్లు చెప్పుకుంటూనో కాలాన్ని ఖర్చు చేస్తారు. వీళ్ళకు జీతాలు ఇస్తున్నది ఇందుకోసమా? వాళ్ళతో వాగి వాగి అనంతనారాయణ బుర్ర బద్దలౌతుంది. బజారులోనికి వస్తే, స్త్రీ పురుషులు చెట్టాపట్టాలు వేసుకొని, చేతుల్ని ఊయల్లా వూపుకుంటూ, కిలకిల నవ్వుకుంటూ నడుస్తారు. ఇది నడిరోడ్డు—నలుగురూ చూస్తే అసభ్యంగా ఉంటుంది, చూసే వాళ్ళు ఏం అనుకుంటారు? అనే తలంపు వాళ్ళకు కలగదో లేక చూసి వాళ్ళు అసూయపడి కళ్ళు కుట్టుకుంటే తమకేం నష్టం అని నిర్లక్ష్యమో? ఛీ! ఛీ! రోజురోజుకి ప్రజల్లో ఏమిటో ఈ మార్పు?

అనంతనారాయణ ఇంటికి చేరగానే వీధితలుపుకి వేసి ఉన్న తాళం కప్ప వెక్కిరించింది. తలుపుకి ఉన్న తాళం చూసే సరికి అతనికి వెర్రికోపం వచ్చింది.

'ఛీ! ఏం మనిషి? అలసి సొలసి భర్త ఇంటికి వస్తాడన్న జ్ఞానం లేకుండా ఈవిడ తిరుగుళ్ళేమిటి? ఇప్పుడేం చేయాలి? ఎక్కడని తానామెను వెతుకుతాడు?' తల బాదుకుంటూ నిల్చున్నాడు. కోపంతో ముఖం కందగడ్డలా తయారయింది.

ఎవరిమీద కోపం ప్రదర్శించాలి?

ఎదురుగా లేని భార్య మీదా?

తలుపుకి ఉన్న తాళం మీదా?

తలుపులు వేసి ఉన్న ఇంటిమీదా?

లేక ఆఫీసునుంచి వచ్చిన తనమీదా?

చేసేదిలేక భార్యకోసం ఎదురుచూడసాగాడు. కనుచూపు మేరలో ఆమె జాడ లేదు.

'ఛీ! బొత్తిగా సిగ్గూ శరమూ లేవు. నడిరోడ్డు మీద అంతలా ప్రణయం ఒలకబోసుకుంటూ తిరగాలా? నేటి సినిమాల ధర్మమా అని మంచి బుద్ధులు అలవడకపోయినా, ఈ ఆధునికత మాత్రం అలవడింది' అనుకున్నాడు, రోడ్డుమీద జంటల్ని చూసి. అయినా తన కెందుకు ఎవ రెలా పోతే?

భార్య వస్తున్న జాడ లేదు.

ఎదురింటి గోపాలం ఇంకా ఆఫీసునుంచి వచ్చినట్లు లేదు. అతని భార్య రమణి భర్తకోసం నిరీక్షిస్తున్నట్లుంది. అప్పుడే స్నానం చేసి ఇస్త్రీ చీర కట్టుకుని ఉంది— పాలరాతి బొమ్మలా! ఉహుఁ! తనకూ ఉంది భార్య! ఏం ప్రయోజనం? రమణిలా గుమ్మంలో నిల్చుని నిరీక్షించకపోయినా బాధలేదు. కనీసం ఇంటికి తాళం పెట్టి బయటికి వెళ్ళకపోతే అదే పదివేలు. వాచీ వంక చూశాడు. వాచీలో పెద్ద ముల్లు ముందుకు ఉరకలు వేస్తున్నట్లే అతనిలో కోపం కూడా ఉరకలు వేస్తున్నది.

"ఈ రోజు మీరు చాలా తొందరగా వచ్చారే! రోజూలా ఆలస్యంగా వస్తారనుకొని కాంతమ్మగారి ఇంటికి వెళ్ళాను" అంది అనంతనారాయణ భార్య కాశీరత్నం తలుపు తాళం తీస్తూ.

'హుఁ! భర్త ఇంటికి వచ్చేసరికి ఇంటి దగ్గర లేనందుకు ఆమెలో బాధ లేదు. పైగా ఆ ముసి ముసి నవ్వేమిటో?'

ఆమె లోపలికి అడుగు వేసింది. ఆమె వెనకే తను వెళ్ళి కోపమ్మంతా ప్రదర్శించి గభాలున తలుపులు మూశాడు అనంతనారాయణ.

అనంతనారాయణకు కోపాన్ని అణుచుకోవడం సాధ్యం కాలేదు. భార్యమీద ధుమధుమలాడాడు. భర్త ధుమధుమలాడుతూ ఉంటే కాశీరత్నానికి కోపం నసాళానికి ఎక్కింది. భర్తను కొట్టలేదు. ఎదిరించలేదు. అందుకే వంటింటిలోనికి వెళ్ళక నేరుగా పడక గదిలోనికి వెళ్ళింది.

'చాలా బాగుంది! అలసి సొలసి ఇంటికి వచ్చే భర్తల కోసం కంటిలో వత్తులు వేసుకుని అందరి భార్యలు వీధి గుమ్మంలో నిరీక్షిస్తూ ఉంటే, ఈవిడ గారికి అలాంటి ఆలోచన లేదు. తాళం పెట్టి వీధిలోకి పోవడం. పోనీ, ఇంటికి వచ్చిన తరవాతనైనా పొరపాటున పశ్చాత్తాప పడడంపోయి, బుంగమూతి పెట్టుకొని అలక గృహంలో మంచం మీద పవ్వళించడం' అనుకున్నాడు భార్యకు వినిపించేటంత స్వగతంగా.

"అనండి! ఎన్నైనా అనండి! ఆఫీసులో బంట్రోతులతో దెబ్బలాడి, వారిమీద చూపలేని కోపం నామీద చూపండి. రోజు రోజూ ఇంటికి తాళం వేసి వెళ్ళిపోతున్నానా ఏమిటి? జన్మాని కొక శివరాత్రి అన్నట్లు ఈ రోజు ఇలా తాళం వేసుకుని వెళ్ళానో, లేదో ఇంటికి వస్తూనే సాధిస్తున్నారు. మీరు రోజూ ఆలస్యంగా ఇంటికి వస్తే తప్పులేదు. ఈ రోజు అయిదు నిమిషాలు ఆలస్యమైతే విరుచుకు పడాలా?"

"అంటే నేను ఇలా గంటల తరబడి దేవిగారి నామజపం చేస్తూ నడి రోడ్డు మీద నిలబడాలా? నీలాగే అంద రాడవాళ్ళూ ప్రవర్తిస్తున్నారా? చూడు ఎదురింటి గోపాలం భార్య భర్తకోసం ఎలా ఎదురు తెన్నులు చూస్తూ నిలుచున్నదో?"

కాశీరత్నానికి భర్త మాటలతో మరింత దుఃఖం ముంచుకు వచ్చింది.

తనేం నేరం చేయలేదే? రోజూ ఇల్లు వదిలి వెళ్ళిపోవడం లేదే? ఈ రోజు ఒక్క అయిదు నిమిషాలు అటూ ఇటూ అయింది. అందుకే ఇంత ధుమధుమలా?

"ఏదో బుద్ధి గడ్డితిని వెళ్ళాను. మరి జన్మలో ఇల్లు కదలను లెండి. బుద్ధి వచ్చింది. ఇంతకీ ఒకర్ననుకొని ఏం ప్రయోజనం? ఇదంతా నా ..."

ఆమె మాటలు మధ్యలోనే త్రుంచేస్తూ, "ఏదో జరిగిపోయింది. నీదేం తప్పులేదు. వేళకు ఇంటికి రావడం నాదే తప్పు. ఇకనైనా అలక మాని, దేవిగారూ, లేవండి" అన్నాడు కోపాన్ని నీలకంఠుడు గరళం మింగినట్లు మింగి, ముఖం మీద చిరునవ్వును ఎరువు తెచ్చుకొని.

కాశీరత్నం భర్త ఎత్తిపొడుపును అర్థంచేసుకుంది. ఇంకా వాగ్యుద్ధం పెంచటం ఇష్టంలేక లేచి వంటింటిలోనికి వెళ్ళింది కాఫీ చేయడానికి. అనంతనారాయణ పైజామా, లాల్చీ తొడుక్కుని వాలు కుర్చీలో కూర్చుని పేపరు తెచ్చుకున్నాడు. తను బయట నిలుచున్నది భార్య అన్నట్లు అయిదంటే అయిదే నిమిషాలు. అయితేనేం? ఆ అయిదు నిమిషాలూ అయిదు యుగాల్లాగ అనిపించాయి. ఎంత శాంతంగా ఉండాలనుకున్నా తన వశం కాలేదు.

కాశీరత్నం కాఫీ తెచ్చింది. ఈ లోకాన్నే మరిచి న్యూస్ పేపర్ చదువుతున్న భర్తనుచూసి, అసలే కోపంగా ఉందేమో మాట్లాడకుండా కాఫీ కప్పు బల్లమీద ఉంచి నేరుగా పెరట్లోకి వెళ్ళిపోయింది. ఎదురుగా పచ్చి మిరప మొక్కలు. ఈ గొడవకంతటికీ అవే కారణం అన్నట్లు ఆమె ఆ మొక్కల వంక

చూపింది. వాటిని వేళ్ళతో సహా పూడబెరికి పారేయా లన్నంతకోపం వచ్చింది. అయినా ఆమె అలా వేయలేక పోయింది. భర్తకు మరింత కోపం వస్తుందన్న భయం కావచ్చు.

ఆ మొక్కల్ని అనంతనారాయణ ఆప్యాయంగా వేసుకున్నాడు. ఆ మొక్కలు ఏ ఇంటిలో ఉంటే ఆ ఇంటిలో సుఖ శాంతులు సమృద్ధిగా ఉంటా యని అతని కెవరో చెప్పారట. ఉదయ సాంధ్యలు విధిగా వాటికి నీరు పోస్తాడు.

'ఏమిటో' పూల మొక్కలూ కావు. కాయ గూరల మొక్కలూ కావు. పచ్చి మిరప మొక్కలు. తింటే కారంతో నోరు మండుతుంది. కళ్ళంట నీళ్ళు వస్తాయి. కాయలు తినకుండానే ఈ మొక్కలు వేసిన నాటి నుంచి తమ మధ్య చిలికి చిలికి గాలివానలు, తనకు కళ్ళ నీళ్ళు తప్పడం లేదు.

కాశీరత్నం పలుమార్లు అనుకుంది— వీటిని పీకి పెంట మీద పారేస్తేనే కాని ఈ జగడాలు తప్పవని. ఆ మాట భర్తతో చెప్పే ధైర్యం లేక పోయింది.

"రత్నం! ఈ పూట కాఫీ కూడ లేదా?" అనంత నారాయణ గదిలోంచి గావుకేక పెట్టాడు.

"ఇంతకాలం మీరు ఏం అంటున్నా కుక్కలా పడి ఉంటున్నాను. ఇంక నా వల్ల కాదు" కాశీరత్నానికి కోపంతోపాటు దుఃఖం వచ్చింది. పచ్చిమిరపకాయలు తినకుండానే ఆమె కళ్ళంట నీళ్ళు తిరిగాయి.

భార్య కోపాన్నీ, ఆ పైన దుఃఖాన్నీ చూసిన అనంతనారాయణ మంచులా కరిగిపోయాడు. అనడే లన్నా. అయిదు నిమిషాలాలస్యం అయిందని భార్య మీద విరుచుకు పడ్డాడు. పాపం! ఆమె బాధపడు తున్నాది.

"కాఫీ కప్పు కళ్ళ ముందుంచుకొని, నన్ను విస్మారంగా అంటున్నారు. ఎంతసేపూ మీకు ఆ దిక్కుమాలిన పేపరు, ఆ ముదనష్టపు మిరప మొక్కలు కనిపిస్తాయి. ఆఫీసులో కిందవాళ్ళ మీదా పై వాళ్ళ మీదా చూపించలేని కోపాన్ని నా మీద చూపించడానికి మాత్రం నేను కనుపిస్తాను" అంది ఏడుస్తూనే.

అనంతనారాయణకు భార్య మిరపమొక్కల్ని తూల నాడడంతో ఆశ్చర్యం వేసింది.

"రత్నం! ఆ మొక్కలేం చేశాయి?"

"మీరు ఆ మొక్కలు వేసిన నాటినుంచే నా మీదదుమదుమలాడడంమొదలుపెట్టారు. మొదట్లో నో మిఠాయో, మల్లె పూవులో తెచ్చేవారు. ఇప్పుడు తెస్తున్నారా? ఇంటికి రాగానే ఒక అరగంట పేపరు, తరవాత ఆ మొక్కలకు నీళ్ళూ, ఇంటిలో ఒక మనిషి ఉన్నదన్న ఆలోచన ఉందా?"

"అంటే ఆ మొక్కల వల్లనే ఈ కలహా లంటావు? ఇంటికి రాగానే కాస్త రెస్టు తీసుకోవాలని ఉండదా? ఎదురుగా తాళం కనిపిస్తే కోపంరాదా? నీ వన్నట్లు అయిదే నిమిషాలు కావచ్చు కాని, ఆ సమయంలో ఆవే అయిదు యుగాలు నాకు. పాపం! ఆ మొక్కలేం చేశాయి?"

"ఏం చేశాయా? ప్రత్యక్షంగా అనుభవిస్తున్నాను చూడండి! ఈ గృహంలో సుఖ శాంతులు కావాలంటే వాటిని పీకేయండి."

"రత్నం! మిరప మొక్కలు ఇంటిలో ఉంటే కలతలూ, కలహాలూ ఉండవంటారు. నిజంగానే అవి.




# మానుష రూపం ధరించిన మయు సృష్టి

గుంటూరు జిల్లా,పొన్నూరుపట్టణంలోదాదాపు ఏడున్నర ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి ఆలయం ఆవరణలో ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి, గరుడాళ్వార్ ఏకశిలా విగ్రహాలు ప్రపంచ ప్రసిద్ధి గాంచినవి.

శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం ఎత్తు 24 అడుగులు, వెడల్పు 13 అడుగులు, మందం నాలుగు అడుగులు. శ్రీ గరుడాళ్వారు విగ్రహం ఎత్తు 27 అడుగులు, వెడల్పు 14 అడుగులు, మందం మూడు అడుగులు. ఈ విగ్రహాలను ఏకశిలల నుండి మలచారు. శివకేశవులఆలయములు ఈ దేవాలయం ఆవరణలో నిర్మించటం ఒక విశేషం. ఈ ఆలయాల నిర్మాణం, విగ్రహాల రూపురేఖలు పరిశీలించిన వారికి "మయుడే మానవ జన్మలో అవతరించా"డనే భ్రాంతి కలుగుతుంది. అపురూపములనదగినవైన ఈ విగ్రహాలను దేశ నలుమూలలనుండి ప్రతిరోజూ వేలాది ప్రజలు వచ్చి దర్శించటం జరుగుతుంది.

ఇంతటి అపురూపమైన విగ్రహాలను, మద్రాసు శిల్పి శ్రీ స్థపతి పొన్నంబాలాచార్యులు 17 ఏటనే గుంటూరు మండలంలోని ఎడ్లపాడు కొండలలో రెండు సంవత్సరాల పాటు ఏకదీక్షతో మలచి తన శిల్పకళా ప్రావీణ్యాన్ని ఈ ఏకశిలల ద్వారా చూపించారు. శ్రీ పొన్నంబాలాచార్యులు ఆంజనేయస్వామి, గరుడాళ్వార్ విగ్రహాలతోపాటు ఏడు అడుగుల ఎత్తుగల నంది విగ్రహాన్నికూడా ఏకశిల నుండి మలచారు. 30 సంవత్సరాల నాడు ఈ ఏకశిలా విగ్రహాలను ట్రాలీల మీద పొన్నూరుకు చేర్చి, 1965 లో సహస్రలింగేశ్వరస్వామి ఆలయం ఆవరణలో ప్రతిష్ఠాపన గావించారు. ఈ ఆలయం ఆవరణలో మహా విష్ణ్వాలయం, సత్యనారాయణస్వామి, పాండురంగ స్వామి, భద్రకాళి, నవగ్రహాలయములు, అఖండ జ్యోతి ఆలయములతోపాటు ఉపాలయాలు కూడా నెలకొల్పినారు. భక్తులు అభిషేకం చేయుటాని కనుగుణంగా 1008 లింగములు ఏక కాలంలో ప్రతిష్ఠించారు. వీటిమధ్య పంచవరాతి శివలింగము ఏడాది పొడుగునా గంధంతో నింపబడి ఉంటుంది.

హిందూమత వైశిష్ట్యం, ఔన్నత్యం తెలిపే ఈ దేవాలయాల నిర్మాణ ధర్మకర్త శ్రీ కోట



జగన్నాథస్వాములు. ఈ దేవాలయ సమూహమునకు చిన్న కాశీ అనే పేరుకూడా కలదు.

**- వి. ఆర్. ప్రసాదరావు**

వాటిని దగ్గరి నుంచి మన దశ తిరిగింది. నాకు ప్రమోషను వచ్చింది. అందుకే వాటిని పదిలంగా పెంచుకుంటున్నాను. నిజంగా నీకు వాటివల్లనే ఈ కలతలు అన్న అనుమానం ఉంటే పీకేయి" అన్నాడు కలకంఠి కంట నీరును చూడనోర్వని అనంతనారాయణ.

"నిజంగా పీకేయనా?"

"నీ ఇష్టం!"

కాశీరత్నం సంతోషంగా పెరట్లోనికి వెళ్ళింది. మూరెడేసి ఎత్తున ఎదిగిన రెండు మొక్కలకు నాలుగేసి కాయలు, ఇంకా బోలెడు పూవు.

'ఈ పచ్చని మొక్కల్ని పీకేయాలా?'

'ఛీ! ఈ ఆలోచనే తప్పేమో? అతను అన్నట్లు ఇంటికి వచ్చేసరికి భార్య లేకపోతే మగవాడు బాధ పడడా? అయినా అతనేం అన్నాడు? కొంచెం విసుగు చెందారు. అది సహజం కాదా? ఒకవేళ తను భావించినట్లు ఈ మొక్కలే దెబ్బలాటకు కారణమైతే ... మరి ఈ మొక్కల వల్లనేగా తన భర్త అంత కోపాన్నీ దిగమింగి మెత్తబడినది? ఛీ! వీటిని పీకేయా అనుకోవడం తన పొరపాటు.

కాశీరత్నం ఇంటిలోనికి వెళ్ళింది.

"మీ కాఫీ బాగా చల్లారిపోయింది. ఉండండి, వేడిచేసి తెస్తాను" అంది భర్తతో.

"రత్నం! నీ వా మొక్కల్ని పీకివేయ లేదా?" అన్నాడు భార్యను చూసి.

ఆ ఇద్దరి ముసి ముసి నవ్వులతో ఆ ఇల్లు మల్లెల పరిమళంతో గుబాళించింది.

*